క్లుప్తంగా

అడ్మిషన్లకు 30న ఆఖరు

గరిడేపల్లి : తెలంగాణ ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు ఈ నెల 30వ తేదీ ఆఖరి తేదీ అని గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ శత్రునాయక్ తెలిపారు. ఆసక్తి కలిగిన వారు స్కూల్‌లో సంప్రదించాలని కోరారు.

ముగిసిన వృత్తి నైపుణ్య శిక్షణ



నిర్వాహకులను సన్మానిస్తున్న లబ్ధిదారులు

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురంలో గత 15 రోజులుగా కార్మిక శాఖ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్యంపై (భవన నిర్మాణంపై) నిర్వహిస్తున్న శిక్షణ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షకుడు కరుణసాగర్ మాట్లాడుతూ గ్రామీణ భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మేకల నాగరాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నర్సరీల్లో 2 లక్షల మొక్కల పెంపకం



బక్కమంతులగూడెంలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీఓ అంజనేయులు

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం, పెదవీడు, చౌటపల్లి, అల్లీపురం తదితర గ్రామాల్లోని నర్సరీలను మండల పంచాయతీ అధికారి ఆంజనేయులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో విత్తనాలు నాటడం జరిగిందన్నారు. వనసేవకుల ద్వారా నిత్యం కలుపు మొక్కలు పెరగకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 2 లక్షల మొక్కలు పెంచుతున్నట్లు చెప్పారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు మౌనిక, కవిత, లక్ష్మణ్‌నాయక్, నరేందర్‌రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ



పెదవీడులో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎల్‌పీఓ శ్రీరామ్

మఠంపల్లి : మండలంలోని పెదవీడులోని ఉన్నత పాఠశాల, గ్రామపంచాయతీతో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కోదాడ డీఎల్‌పీఓ శ్రీరామ్ బుధవారం తనిఖీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పంచాయతీ ఎంపీడబ్ల్యూ సిబ్బందిని ఏర్పాటు చేయడం, తాగు నీరు, విద్యుత్, టాయిలెట్లు తదితర మౌలిక సదుపాయాల లోపాలు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఎంపీఓ ఆంజనేయులు, హెచ్ఎం కీతా శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, బిల్ కలెక్టర్ కస్తాల నాగేష్, బీఎల్ఓలు తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నడిగూడెం : మండలంలోని రామాపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అధికారుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండీ.సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయుడు జి.రామదాసు, ఉపాధ్యాయులు శారద, నాగలక్ష్మి, సునీతకుమారి, చిన్నప్ప, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లు లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

గరిడేపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సీపీఎం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, యాద గిరిరావు పిలుపునిచ్చారు. బుధవారం గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో నిర్వహించిన సీపీఎం మండల సమావేశంలో వారు మాట్లాడారు. డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మకుండా ప్రజా ఉద్యమాల సారథులైన మల్లు లక్ష్మీని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్, తుమ్మల సైదయ్య, భిక్షం, శ్రీనివాస్, వెంకయ్య, రామ్మూర్తి, వీరస్వామి, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో 34, హుజూర్‌నగర్‌లో 24

- రెండు నియోజకవర్గాల బరిలో నిలిచిన 58 మంది అభ్యర్థులు
- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు



హుజూర్‌నగర్ : నామినేషన్ విత్ డ్రా చేసుకుంటున్న గంగిరెడ్డి కోటిరెడ్డి

కోదాడ : ఈ నెల 30న జరగనున్న కోదాడ అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 34 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్‌లను దాఖలు చేయగా వారిలో ముగ్గురి నామినేషన్‌లను అధికారులు తిరస్కరించారు. బుధవారం మరో ఇద్దరు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకోవడంతో 34 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు. వీరిలో 30 మంది పురుషులు కాగా నలుగురు మహిళా అభ్యర్థులున్నారు. వివిధ పార్టీలకు చెందిన వారు 10 మంది ఉండగా, 24 మంది ఇండిపెండెంట్లు ఉన్నారు.

కోదాడలో బరిలో ఉన్న అభ్యర్థులు..

బొల్లం మల్లయ్యయాదవ్ (బీఆర్ఎస్ పార్టీ), నలమాద పద్మావతిరెడ్డి (కాంగ్రెస్ పార్టీ), పిల్లుట్ల శ్రీనివాస్ (బీఎస్పీ), మేకల సతీష్‌రెడ్డి (జనసేన), మల్లెబోయిన ఆంజనేయులు (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ), మట్టిపల్లి సైదులు (సీపీఎం), ఏపూరి సోమయ్య (ఎంసీపీఐ), మెరిగ సైదిబాబు (ధర్మ సమాజ్ పార్టీ), షేక్ అబ్దుల్ మాలిక్ (భారత చైతన్య యువజన పార్టీ), ఇస్లావత్ రవినాయక్ (బ్లూ ఇండియా పార్టీ). ఇండిపెండెంట్లుగా లింగిడి వెంకటేశ్వర్లు, తండు ఉపేందర్, గంగిరెడ్డి కోటిరెడ్డి, సారగాని సుధాకర్‌రెడ్డి, బెల్లంకొండ నవీన్, పిట్టల సైదులు, కొల్లు లక్ష్మీనారాయణరావు, షేక్ మస్తాన్ సాహెబ్, చక్రాల లింగయ్య, పచ్చిపాల రామకృష్ణ యాదవ్, సామపంగు అఖిల్, సుంకర లింగారెడ్డి, ఇనుగుర్తి వెంకటరమణ, కందుల మురళి, కొమ్ము రమేష్, గుండు ఉపేందర్, చెరుకుపల్లి ప్రేమ్‌కుమార్, మారేడు రామకృష్ణ, రైరాల సుమన్, మనుకుంటల భవాని, చేకూరి మల్లయ్య, బాదె శ్రీవిద్య, మంద గౌతమి, గునగంటి సైదులు ఉన్నారు.

పోటీలో 24 మంది..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ అసెంబ్లీ స్థానానికి దాఖలైన నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారం ముగిసింది. అనంతరం మొత్తం 24 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అసెంబ్లీ స్థానానికి మొత్తం 40 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయగా పరిశీలనలో ఐదుగురి నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. దీంతో 35 మంది అభ్యర్థులు పోటీకి అర్హత సాధించారు. వీరిలో మరో 11 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ప్రధాన పార్టీలతో పాటు మొత్తం 24 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

బరిలో ఉన్నది వీరే..

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి (కాంగ్రెస్ పార్టీ), శానంపూడి సైదిరెడ్డి (బీఆర్ఎస్ పార్టీ), చల్లా శ్రీలత (బీజేపీ), మల్లు లక్ష్మి (సీపీఎం), రాపోలు నవీన్‌కుమార్, (బీఎస్పీ), పిల్లుట్ల రఘు (ఏఐఎఫ్‌బీ), అవిరెండ్ల జ్యోతి (ధర్మ సమాజ్ పార్టీ), తిమ్మారెడ్డి సైదిరెడ్డి (అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్), నందిపాటి జానయ్య (తెలంగాణ సకల జనుల పార్టీ), పిల్లలమర్రి లావణ్య (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), వస్కుల సైదమ్మ (ఎంసీపీఐ (యూ) పార్టీల అభ్యర్థులు ఉన్నారు. వారితో పాటు స్వతంత్ర అభ్యర్థులు అంజనపల్లి రవి, చీకూరి లీలావతి, బాణోతు నాగేశ్వరరావు, పిన్నని సంపత్‌కుమార్, పోతురాజు విజయ్, బండారు నాగరాజు, బాదె నర్సయ్య, మేడి రమణ, భూక్యా రవినాయక్, చిలక రాంబాబు, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, మచ్చా సందీప్, డాక్టర్ దేశగాని సాంబశివగౌడ్‌లు బరిలో నిలిచినట్లు రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. కాగా, గుర్తులు కేటాయించిన సందర్భంగా అధికారులు అభ్యర్థులతో సమావేశం నిర్వహించి గుర్తులపై అవగాహన కల్పించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తోంది

- మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు



ఎంపీటీసీలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు

మునగాల : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తున్నందున వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్నారని, రాష్ట్రంలో, కోదాడలో కాంగ్రెస్ విజయం తథ్యమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. మండలంలోని రేపాల, నేలమర్రి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ సభ్యులు సొంపంగు మోహన్, బోడ సైదమ్మ బుధవారం బీఆర్ఎస్‌కు స్వస్తి పలికి కాంగ్రెస్‌లో చేరారు. బుధవారం రాత్రి కోదాడలో చందర్‌రావు నివాసంలో వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అదేవిధంగా విజయరాఘవపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చు అశోక్, గుండు సతీష్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరగా వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, మండల నాయకులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎలక నరేందర్‌రెడ్డి, ఉప్పల జానకిరెడ్డి, కొప్పుల జైపాల్ రెడ్డి, కాసర్ల బోస్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాములకు అన్నదానం హర్షణీయం

భానుపురి : కార్తీక మాసంలో నియమ నిబంధనలు పాటిస్తూ నలభై రోజుల పాటు దీక్షలో ఉండే అయ్యప్ప స్వాములకు ప్రతిరోజు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు, ఇతర దీక్షా స్వాములకు డిసెంబర్ 31 వరకు శబరినగర్ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నిర్వహించే అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గండూరి ప్రకాష్, మొరిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ వూర రామ్మూర్తి, మద్ది శ్రీనివాస్ యాదవ్, శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి సభ్యులు విజయ్, ఉపేందర్ ఉన్నారు.

మూసీ నదిపై లిఫ్ట్ నిర్మించి సాగునీరు అందిస్తా

- హుజూర్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి



సోమేశ్వరస్వామి ఆలయంలో శివలింగానికి అభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి

నేరేడుచర్ల : బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మూసీ నది నీరు వృథాగా పోకుండా చిల్లేపల్లి వద్ద చెక్ డ్యాం నిర్మించామని, రైతుల కోరిక మేరకు మూసీ నదిపై లిఫ్ట్‌ను నిర్మించి చెరువులను నింపడంతో పాటు రైతులకు సాగునీరు అందిస్తానని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిల్లేపల్లి వద్ద మూసీనదిలో గంగమ్మకు పూజలు చేసి అనంతరం చిల్లేపల్లి, బోడలదిన్న, ముకుందాపురం, సోమారం, కల్లూరు, పెంచికల్‌దిన్న, మేడారం, బక్కయ్యగూడెం, పత్తేపురం, జానలదిన్న, వైకుంఠాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. అదే విధంగా మండలంలోని సోమేశ్వర ఆలయంలో శివలింగానికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు శంకరమ్మ, సీనియర్ నాయకులు జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రమణానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ జయబాబు, వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు, లింగయ్య, వీరయ్య, తదితరులు ఉన్నారు.

బీసీల అభివృద్ధే బీజేపీ ప్రధాన ఎజెండా

- హుజూర్‌నగర్ బీజేపీ అభ్యర్థి శ్రీలతారెడ్డి



మేళ్లచెరువు : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : బీసీ కులాల అభివృద్ధే భారతీయ జనతా పార్టీ ప్రధాన ఎజెండా అని బీజేపీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మగ్రిగూడెం, కరక్కాయలగూడెం, బూరుగడ్డ, గోపాలపురం గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోదీ తెలంగాణ రాష్ట్రంలోని బీసీ కులాలకు పెద్దపీట వేయనున్నారని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఆమె వెంట ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు కోటిరెడ్డి, లక్ష్మీనారాయణ, వినోద్, శివకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

మేళ్లచెరువు : తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు నల్లబండగూడెం, మంగళికుంటతండా, కప్పలకుంటతండా, హేమ్లాతండా, కందిబండ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీజేపీని గెలిపిస్తే తండాల్లో వైద్య సదుపాయంతో పాటు రవాణ, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, వీరబాబు యాదవ్, రామారావు, వేణు, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- కోదాడ బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్

మోతె : రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని కోదాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని గోప తండా, నేరడవాయి, తుమ్మగూడెం, నర్సింహాపురం, రావికుంటతండా, కూడలి, సర్వారం, గోల్‌తండా, బుర్కచర్ల, రాంపురంతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కోదాడ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, కన్నంతరెడ్డి శశిధర్ రెడ్డి, ఆరె లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

- సీపీఎం అభ్యర్థి మట్టిపల్లి సైదులు

మోతె : అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని సీపీఎం అభ్యర్థి మట్టిపెల్లి సైదులు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత

కోదాడరూరల్ : ఎన్నికల్లో భాగంగా కోదాడ పట్టణంలో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా పట్టణంలోని మాతానగర్‌కు చెందిన కె.నవీన్ వైన్‌షాప్‌లో గుమస్తాగా పనిచేస్తూ బ్యాంకులో నగదు జమ చేసేందుకు వెళ్తుండగా రూ.5లక్షల 26వేల800 నగదుతో పట్టుబడ్డారు. నగదుకు సంబంధించిన సరైన ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు సిబ్బంది తెలిపారు.

సేంద్రియ వ్యవసాయంతో పర్యావరణాన్ని పరిరక్షించాలి



మాట్లాడుతున్న గడ్డిపల్లి డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి

గరిడేపల్లి : రైతులు తమ పంటలకు హానికరమైన పురుగు మందులు, ఎరువులను వాడకుండా తక్కువ ఖర్చుతో సేంద్రియ వ్యవసాయ విధానాలు పాటిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాలని గడ్డిపల్లి డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గడ్డిపల్లిలో గల శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రంలో 15వ విడత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నగదు బదిలీ కార్యక్రమంలో భాగంగా కేవీకేలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రధాన్ మంత్రి నరేంద్రమోదీ జార్ఖండ్‌లోని ఖుంటిలోని బిర్సా అగ్రికల్చర్ కాలేజీలో జన జాతీయ గౌరవ దివాస్ (ఆదివాసీ ప్రైడ్ డే)ని పురస్కరించుకొని కిసాన్ సమ్మాన్‌నిధి 15వ విడతలో సుమారు రూ.8కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు రూ .18వేల కోట్లు విడుదల చేశారని తెలిపారు. కేవీకే శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, సుగంధి, కంప్యూటర్ ప్రోగ్రామర్ నరేష్, ఉపేందర్, సైదులు, రాంరెడ్డి, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మాలధారులకు అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాలధారులకు అన్నదానం నిర్వహించారు. అన్నదానానికి మండల కేంద్రానికి చెందిన మేకల కృష్ణయ్య –వెంకటమ్మ, గద్దం రామనర్సయ్య –ఎల్లమ్మ దంపతులు, గణపవరంనకు చెందిన చందా వేణు సహకరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, గురుస్వాములు వల్లోజు వెంకన్న, కుందూరు పుల్లారెడ్డి, తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, రచ్చా శ్రీనివాస్, గాయం శ్రీనివాసరెడ్డి, అక్కినేపల్లి శ్రీనివాస్, జల్లా రాంబాబు, జెల్లా పెద్ద వీరస్వామి పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

- ఎంపీ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్ : ఎంపీ ఉత్తమ్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు

హుజూర్‌నగర్ : న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హుజూర్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని బార్ అసోసియేషన్ హాల్‌లో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తాను ఎమ్మెల్యేగా, ఎంపీగా, రాష్ట్రమంత్రిగా పనిచేసిన కాలంలో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని అదే వరవడిని ముందు కూడా కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక కోర్టు భవన సముదాయానికి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయింపజేసి అత్యాధునిక వసతులతో అతిపెద్ద న్యాయస్థాన భవన సముదాయాల నిర్మాణానికి, న్యాయమూర్తుల వసతి గృహాల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. న్యాయవాదులు తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి తనకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. అనంతరం ఉత్తమ్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, శ్రీనివాసుల రవికుమార్, నట్టి సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, చల్లా కృష్ణయ్య, బాలకృష్ణ, యాదగిరి, నవీన్‌కుమార్, నాగేష్ రాథోడ్, క్రాంతికుమార్, మహిళా న్యాయవాదులు రేణుకాదేవి పాల్గొన్నారు.



కోదాడరూరల్ : గణపవరంలో బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఉత్తమ్

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



హుజూర్‌నగర్‌రూరల్ : ఉప సర్పంచ్ ఆదెమ్మను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ ఉత్తమ్

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్క కార్యకర్త పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ ఉప సర్పంచ్ శీలం ఆదెమ్మ తన అనుచరులైన పార్లనబోయిన మల్లయ్య, పొదిల నర్సింహారావు, మరో 50 కుటుంబాలతో కలిసి బుధవారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఉత్తమ్ సమక్షంతో కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా పట్టణంలోని బీజేపీ నాయకుడు చేకూరి అనంతరాములు, ఆయన అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఉత్తమ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, గెల్లి రవి, సుబ్బారావు, సంపత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలి

కోదాడరూరల్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖయమైందని ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గణపవరంనకు చెందిన 25 బీఆర్ఎస్ పార్టీ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. మాయమాటలు చెప్పి మరోసారి ఓటు అడిగేందుకు వస్తున్న బీఆర్ఎస్ నాయకులను డబుల్ బెడ్ రూం, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, పేపర్ లీకేజీల వంటి అంశాలపై నిలదీయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేయాలి

మఠంపల్లి : సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ నాయకులతో కలిసి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు దాశరథి రామక్రిష్ణ, సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, నాయకులు జాన్, అలీబాబా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

గరిడేపల్లి : మండలంలోని పానుగోడులో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు వివరిస్తూ బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. మాజీ ఎంపీపీ రమేష్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ బత్తిని రాంబాబుగౌడ్, నేలపట్ల వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ, భద్రయ్య, మనోజ్, సాయి పాల్గొన్నారు.

కాపుగల్లులో..

కోదాడరూరల్ : మండలంలోని కాపుగల్లులో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఇంటింటికి వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, చలసాని జగన్, మురళీ, హనుమంతరావు ఉన్నారు.

గుడిబండలో..

గుడిబండలో పద్మావతిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎండీ.రఫీ, కుక్కడపు సైదులు, ఝాన్సీ, రమాదేవి, సిద్ధు, నాగరాజు, హసన్‌అలీ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

అర్వపల్లి : రైతులు ధాన్యంలో 17శాతం లోపు తేమ ఉండేలా చూసుకొని కేంద్రాలకు తేవాలని తిమ్మాపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం కోరారు. మండల పరిధిలోని తిమ్మాపురం, జ్యోతులనగర్, కుంచమర్తి, కొమ్మాల, కోడూరు, అడివెంల గ్రామాల్లో బుధవారం పీఏసీఎస్, సెర్ప్, ఎన్‌డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఎన్‌డీసీఎంఎస్ నిర్వాహకుడు చిర్రబోయిన వెంకన్న పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

నూతనకల్ : ఎన్నికల ప్రచార కార్యక్రమాలతోపాటు పోలింగ్ సమయంలో అసాంఘిక చర్యలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నరేష్ అన్నారు. బుధవారం తాళ్లసింగారం, యడవెల్లి గ్రామాల్లో పోలింగ్ నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మా కారు గుర్తుకే ఓటు వేయండి

- జనసేన ప్రచారంలో ఆ పార్టీ అభ్యర్థి సతీష్‌రెడ్డిని కోరిన బీఆర్ఎస్ కార్యకర్త



సతీష్‌రెడ్డిని ఓటు వేయమని కోరుతున్న బీఆర్ఎస్ కార్యకర్త

మునగాల : కోదాడ నియోజకర్గ బీజేపీ బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి సతీష్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్త అభ్యర్థించిన సంఘటన బుధవారం మండలంలోని రేపాలలో జరిగింది. వివరాలు.. జనసేన పార్టీ తరఫున బరిలో ఉన్న మేకల సతీష్‌రెడ్డి తన బుధవారం మండలంలోని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా రేపాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాముల రాఘవేందర్ జనసేన అభ్యర్థిని కారు గుర్తుకు ఓటు వేయాలని కృతజ్ఞతభావంతో అడిగి, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కోదాడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ చేపట్టిన అభివృద్ధిని వివరించారు. దీంతో జనసేన అభ్యర్థి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇంత సామ్యంగా ఓటు అడుగుతున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనంతగిరిలో తన ప్రచార వాహనాన్ని అడ్డుకొని శాంతి భద్రతలకు అసౌకర్యం కల్పించారన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



నేరేడుచర్ల : మాజీ సర్పంచ్‌కు కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న సాముల శివారెడ్డి




చిలుకూరు : కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్ల : నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ రాష్ట్ర నాయకుడు సాముల శివారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని 10, 15 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగయ్య, ప్రకాశ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దూళిపాల ధనుంజయనాయుడు, నాయకులు సుగుణ, కోటేశ్వర్‌రావు, సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుధవారం కోదాడలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నీటి సంఘం మాజీ చైర్మన్ బీరవల్లి వెంకటరెడ్డి, పలువురు ఉన్నారు.

చిలుకూరు : మండలంలోని రామాపురంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు తాడేపల్లి లింగయ్య, మరో 20 కుటుంబాలు ఉన్నారు. ఈ సమావేశంలో మహా కూటమి యువజన నాయకులు విజయ్ భాస్కర్, సూరేపల్లి రాజేష్, మీసాల భగత్, రామారావు, వీరేందర్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో గుర్తుతెలియని వృద్ధుడు మృతి



వృద్ధుడి మృతదేహం

హుజూర్‌నగర్: అనారోగ్యంతో గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందాడు. ఈ ఘటన బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలో వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ పట్టణంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వృద్ధుడు హుజూర్‌నగర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లోని రేకుల షెడ్డులో పడుకునేవాడు. మంగళవారం సాయంత్రం అతను అపస్మారక స్థితిలో హాస్పిటల్ గేట్ పక్కన పడిపోయాడు. వెంటనే అక్కడ ఉన్న కొంతమంది హాస్పటల్‌కు తరలించారు. డాక్టర్లు అతనిని పరీక్షించి అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 8712586051 నంబర్‌ను సంప్రదించాలని ఎస్ఐ సూచించారు.